విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రామాల సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సమ్మిళిత సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం టిపి గూడూరు మండలం కొత్త కోడూరు పంచాయతీ పరిధిలో మూడవ రోజు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పి డి కండ్రిక, గమళ్లపాలెం లలో పర్యటించిన మంత్రి కాకాణికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పి డి కండ్రిక గ్రామంలో మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్న వైనం తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, అర్హత కలిగి సాంకేతిక కారణాలతో అందకపోయిన వారికి అందించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నట్టుగా తెలిపారు. ప్రతి గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లు వేసామన్నారు. గ్రామాలకు అవసరమైన తాగునీరు, సాగునీరు అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పి డి కండ్రిక గ్రామంలో పేద గిరిజన మహిళలు ఎదురేగి ఇచ్చిన హామీలు నెరవేర్చారని సంతోషం తో చెప్పినప్పుడు ఆత్మసంతృప్తి కలిగిందన్నారు.

అన్ని గ్రామాల్లో గతానికి ఇప్పటికి స్పష్టమైన తేడా కనిపిస్తుంద న్నా రు. రైతు లకు గిట్టుబాటు ధరను మించి ఆదాయం సమకూరు తుందన్నారు. అం దు చేతనే గిట్టుబాటు ధర కోసం పోరాటాలు జరిగిన సందర్భాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో యం పి డి ఓ హేమలత, వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

31న కిన్నెర బ్రహ్మయ్యకు ప్రతిభా పురస్కారం ప్రదానం

విశాలాంధ్ర-కందుకూరు: ఈనెల 31వ తేదిన హైదరాబాద్ లోని ఎన్టీఆర్ కళా మందిరం తెలుగు విశ్వవిద్యాలయంలో విఆర్ కోట కిన్నెర బ్రహ్మయ్యకు జానపథ కళారంగంలో 20 20 పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తరుపున అందుకో నున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ అభినందనలు తెలియ జేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చారిత్రక జానపద సాంస్కృతిక ప్రదర్శనలు నేటికీ బతికిస్తున్న మారుమూల గ్రామ ప్రాంతాల్లో వున్న కళాకారులను గుర్తించి వారికి ప్రోత్సకాలు అందించడం ఎంతో అభినందించదగినదే. కిన్నెర బ్రహ్మయ్య వారసత్వంగా ఈ కళలను పునికిపుచ్చుకున్నారు. పల్నాటి వీర చరిత్ర, బ్రహ్మనాయుడు కథ ,జానపదుల గాథలు శ్రావ్యంగా ఆలపించగలరు. ఈ కళలను కళాభిమానులు ,కళాపోషకులు ఆదరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అభినందనలు తెలియజేసిన వారిలో కళ్యాణీ భారతి అధ్యక్షుడు ఉమ్మడి శెట్టి. వెంకట శేషయ్య ,జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాలకోటేశ్వరరావు, కోశాధికారి గాండ్లహరి ప్రసాద్ ఉన్నారు.

దేవాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సంతృప్తి

విశాలాంధ్ర-కందుకూరు: జ్యోపం లేకుండా అంకమ్మతల్లి దేవాలయం నిర్మాణ పనులు జరుగుతున్న తీరు పట్ల కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణంలోని అంకమ్మతల్లి దేవాలయం పున:నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆయన పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయంను సందర్శించారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయంలో జరుగుతున్న పనుల గురించి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంను శిల్పులు అత్యంత సుందరంగా , ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్మిస్తున్నారని చెప్పారు. శిల్పిలు తన నైపుణ్యంతో అబ్బుర పరిచే విధంగా స్తంబాల పై అమ్మవారి రూపాలను , కళాత్మక , సృజనాత్మకత ఉట్టి పడేలా శిల్పలను నిర్మిస్తున్నారని వెల్లడించారు. జ్యోపం లేకుండా దేవాలయం నిర్మిస్తున్న శిల్పిలను , ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావు , ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు , తలపనేని వెంకటేశ్వర్లు , ఎనిమిరెడ్డి వెంకట రెడ్డి , ఆవుల మాధవరావు , పాల్గొన్నారు.

ఘనంగా బాబా గంధోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: స్థానిక కోవూరు రోడ్డులోని సాయిబాబా గంధమహోత్సవ కార్యక్రమం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విక్కిరాల పేట రోడ్డులోని నుంచి పోస్ట్ ఆఫీస్ ,డిపో సెంటర్ మీదుగా సాయిబాబా గుడికి గందోత్సవం చేరు కుంది. డప్పు వాయిద్యాల మధ్య గంధోత్సవం ఊరేగింపు నిర్వహించారు. బాబా భక్తులు ఈ కార్యక్రమం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వారి భక్తిని చాటుకున్నారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

బిజెపి కి గుడ్ బై చెప్పనున్న పసుపులేటి

- నియోజకవర్గంలో నేతల మధ్య సఖ్యత కరువు
- మండల అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించిన ఆయన సోదరుడు
- టిడిపి వైపు అడుగులు వేయవచ్చని ఊహాగానాలు

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గ బిజెపి నేత, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ భారతీయ జనతా పార్టీ కి గుడ్ బై చెప్పనున్నాడు. సొంత పార్టి బిజెపి లో నేతలు కలసి రాకపోవడంతో కనీస కార్యక్రమాలు చేయడానికి కుడా ఇబ్బందులు పడ్డ సుధకర్ సేవ అనేది పార్టీలకు అతీతంగా ఉండాలని, నిబంధనలు అడ్డురాకూడదని బావించి, తన పిఎస్సార్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాడు. తన భార్య సుగుణమ్మ ప్రోత్సాహంతో కావలి పట్టణంలో పిఎస్ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజల చేత శెభాష్ సుధాకర్ అని ప్రజల ఆశీస్సులు అందుకుంటున్నాడు. భారతీయ జనతా పార్టీ తరపున కావలి నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న సుధకర్ కు, కనీసం డిపాజిట్ కూడా తెచ్చుకోలేని నాయకుల నుండి తల నొప్పులు ఎదురు కావడం, మాదే టికెట్ అని భీష్మించుకొని కుర్చోవడంతో ఎటూ తేల్చుకోలేక పార్టీ నుండి వైదొలగడానికి సిద్ధపడ్డాడు. జాతీయ స్థాయిలో కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలసి మెలసి ఉండే సుధాకర్ కు స్థానిక బిజెపి నేతలు సహకరించకపోవడం, ఆయన చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉండటం వంటి వాటితో మనస్థాపానకి గురైన పసుపులేటి పార్టీలో ఇమడలేని పరిస్తితి ఏర్పడింది. అందుకే బోగోలు మండల బిజెపి అధ్యక్షుడుగా ఉన్న తన సోదరుడు వెంకటేశ్వర్లు చేత బుధవారం రాజీనామా చేయించిన సుధాకర్, తానూ పార్టీ నుండి వైదొలు గుతానని అధిష్టానానికి సంకేతాలు పంపాడు. టిడిపిలో సుధాకర్ చేరుతారనేది స్పష్టంగా కనిపిస్తుంది. గత ఎన్నికల్లో జనసేన తరపున పోటి చేసి జిల్లాలోని ఇతర జనసేన అభ్యర్ధుల కంటే అత్యధిక ఓట్లు సాధించి కావలి నియోజకవర్గంలోని ప్రత్యర్ధుల ఫలితాలను తారుమారు చేశాడు. గెలిచినా, ఓడినా ప్రజలకు సహాయం చేస్తాను అన్న మాట ప్రకారం ఆయన సేవ చేస్తున్నారు. కరోనా సమయంలో ఎవ్వరూ బయటకు రాలేని సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి భరోసా కల్పిస్తూ కావలి నియోజకవర్గంలో ఇంటింటికీ తన ట్రస్ట్ సభ్యుల ద్వారా కూరగాయలు, నిత్యావసర సరకులు అందించారు. ఒకటి రెండు రోజులు ఇచ్చి సరిపుచ్చుకోకుండా నెలల పాటు వారికి అండగా నిలిచారు. గ్రామాల్లోని బడులకు మౌలిక వసతులు, ఆధునీకరణకు ఆయన ట్రస్ట్ ద్వారా పెద్ద మొత్తం వెచ్చించారు. దేవాలయాల ఆధునీకరణకు, గ్రామాల్లోని రోడ్ల మరమ్మత్తులకు, ఇతర ఆర్ధిక సమస్యలకు సహాయం చేశారు. కొత్త బోర్లు వేయించడం, బోర్లు మరమ్మతులు చేయించడం, వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని అందిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. 2000 మంది విద్యార్ధులకు ఉచిత బస్సు పాసులను ఈ సంవత్సరం అందించారు. బోగోలు మండలంలో తన సొంత నిధులతో గ్రామాల్లో ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేశారు. అవసరమైన్ సందర్భంలో వాటికి మరమ్మత్తులు చేపడుతున్నారు. పాత బిట్రగుంట హై స్కూల్ ను గతంలో ఒక కోటి రూపాయలతో కార్పోరేట్ తరహాలో అభివృద్ది చేశారు. పేదల ఇంట పెళ్లిళ్లకు మంగళసూత్రం ఆయన ట్రస్ట్ నుండి అందిస్తున్నారు. పేదలు వైద్య ప్రయాణం కోసం ఇబ్బంది పడకూడదని తన ట్రస్ట్ ద్వారా ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా సేవలను అందిస్తు న్నారు. పలు అన్న దాన కార్యక్రమాలకు సహకా రం అందిస్తున్నారు. పలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హించారు. జనసేన నుండి బిజెపి కి వెళ్ళిన ఆయన కావలి నియోజకవర్గంలో 50,000 సభ్యత్వాలు చేసి రాష్ట్ర స్థాయిలో రికార్డు సృష్టించి బెజెపి పెద్దల దృష్టిని ఆకర్షించాడు. సొంత ఊరి ప్రజలు, సొంత కుటుంబం లాంటి నియోజకవర్గాన్ని ఆయన దూరం చేసుకోలేక, స్థానికంగా పోటీ కే సై అంటున్నారు. పసుపులేటి సుధాకర్ కు డిల్లీ వరకు పరిచయం ఉన్నప్పటికీ, పార్టీ మనుగడనే ప్రశ్నార్ధకం చేస్తున్న స్థానిక నేతలు మాత్రం ఆయనకు సహకరించకపోవడం గమనార్హం. అపర దాన కర్ణుడుగా, పేదల పాలిట దైవంలా కనిపించే సుధాకర్ 2024 ఎన్నికల్లో ఏ పార్టీ నుండి పోటీ చేసినా గెలుపొందటం మాత్రం ఖాయంగా కనిపిస్తుంది.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర - నెల్లూ రు: నెల్లూరు నగరం లోని ఆదిత్య నగర్ లో బీసీ కార్యాల యంలో జర్నలిస్ట్, నాగరాజు ను బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు మధుబాబు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నాగరాజు పత్రిక రంగంలో సేవలందించి తనకంటూ మంచి పేరు సంపాదించు కున్నారని ప్రశంసించారు. పత్రికల్లో వెనకబడిన వర్గాలకు చెందిన వార్తలను ప్రముఖంగా అందిం చారన్నారు. 20 ఏళ్లు పత్రికా రంగంలో నిబద్ధతగా పని చేయడం బీసీలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళా నేత కాకు కృష్ణకుమారి, రాచాల ప్రసాద్, పద్దాల గోపాల్ , నక్కా దినేష్ యాదవ్, మన్నవరపు శ్రీకాం త్, పెయ్యల పవన్ కుమార్, గొల్లపల్లి రవీంద్ర , మనం నిదంజన్, ప్రభాకర్ పా ల్గొన్నారు.



భక్తాంజనేయ స్వామి విగ్రహం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కందుకూరు: పట్టణంలో కనిగిరి రోడ్డు ఎల్ఐసి ఆఫీస్ ఎదురు ఉన్న భక్తాంజనేయ స్వామి విగ్రహం వద్ద శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులు పండుగ నిర్వహించారు.కొత్త నరేంద్ర దంపతులు, శ్రీరామనవమి కమిటీ సభ్యులు స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వినియోగం జరిగింది.

కోదండ రామాలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరులో పెద్ద బజారు నందు ఉన్న కోదండ రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా కోదండ రామునికి విశేష పూజలు నిర్వ హించారు. స్వామివారి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రం శ్రీరామనవమి రోజు రావడంతో కోదండ రామునికి ఉదయాన్నే గంధాభిషేకం, పంచామృత అభిషేకం అర్చక స్వామి రామ చంద్రాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి వలేటివారిపాలెం మండలానికి చెందిన స్వయం సహాయక సంఘాలకు సంబంధించి మండల రెవెన్యూ కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సాయం చెక్కులు పంపిణీ చేయనున్నట్లు వలేటివారిపాలెం మండల వైసీపీ మీడియా అధికా ప్రతినిధి పరిటాల వీరాస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



కన్నులపండువగా సీతారామకల్యాణం

విశాలాంధ్ర-కందుకూరు: తెలుగువారి ఆరాధ్య పండుగ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమం కందుకూరు ముత్తరాశిపాలెం లోని కోదండరామస్వామి ఆలయం వద్ద కన్నుల పండువగా జరిగింది. రామాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించు కున్నారు. సీతారామ కళ్యాణ మహోత్సవంలో బోడి అంకమ్మ మనవడు అరవింద్, సుప్రజ దంపతులు కళ్యాణ పీటలపై కూర్చున్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా హాజరయ్యారు. అలయ ప్రాంగణం అంతా స్ధానిక ప్రజలు, భక్తులతో కిటకిటలాడింది. పట్టణ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు సాక్షిగా నేత్ర పర్వంగా సాగిన కళ్యాణం మహోత్సవం అనంతరం భారీగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకారులు సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు సంఘ సభ్యులు నరసింగరావు, మోసంగి కోటేశ్వరరావు, శ్రీనివాసులు, రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు మోసంగి హోరి, రుద్రబోయిన రాజు, బైనీడి నరేష్, ఓగూరు రమేష్, తారకరత్న, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, నాని, రామరాజు, శ్రీనివాసులు, శ్యాం ప్రసాద్, రాజు, కృష్ణంరాజు, మోసంగి ప్రసాద్, కొంగల ప్రకాష్, సాయిరాజ్, బైనీడి కార్తీక్, సిహెచ్. మధుబాబు, కె. శివ, గుబ్బరబోయిన ప్రవీణ్, ఆర్. చంద్ర, సురేష్, బోడి రామ్ నాథ్, నరసింహా, వెంకటేష్, శ్రీను, నరేష్, ఓగూరు శ్రీను, రాజు, గుణ, ప్రసాద్, అనీల్, సుధీర్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కందుకూరు పట్టణ పరిధిలోని దూబగుంట, మండలంలోని కోవూరు, పంటవారిపాలెం గ్రామాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు పాల్గొన్నారు.మధ్యాహ్నం ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల, పెదపట్టపు పాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.పెదపట్టపుపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు సీనియర్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మీ పదవి నేను పెట్టిన బిక్ష ఎమ్మెల్యే: మేకపాటి

విశాలాంధ్ర- ఉదయ గిరి: 'నియోజక వర్గంలో అనేక మంది నాయకులు నేను పెట్టిన భిక్షతో నాయ కులై నా మీదే విష ప్రచారం చేస్తు న్నారు..' అని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖ ర్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేను ఆ పార్టీ కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అనేక కష్టనష్టాలకు వచ్చి పార్టీ కోసం పనిచేస్తే చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారున ప్రజల్లో గుర్తింపు లేని నాయకుల్ని కూడా నాయకుల్ని చేస్తే వారే నాపై తిరగబడుతున్నారన్నారు. దిష్టిబొమ్మలు దగ్ధం చేయడంతో నా దిష్టి పోయిందన్నారు. నాపైన అవాకులు చావాకులు పేలే నాయకులు కూడా త్వరలో ఇదే దుస్థితి ఏర్పడుతుందని ఎద్దేవా చేశారు. ఉదయగిరి పట్టణ ప్రజలు నన్ను ప్రేమించినంతగా ఏ నాయకుడిని కూడా ప్రేమించ లేరని నాకోసం అవసరమైతే ఎంతకైనా తెగిస్తారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఈ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేనిచో నియోజకవర్గ ప్రజలు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు పోలీసు లు మీ దగ్గర ఉంటే ప్రజలు నాకు కవచంలా నిలబడి ఉన్నారన్నారు . ప్రజలకు తెలియని వారిని కూడా నాయకుల్ని చేస్తే వారే నాపై తిరగబడు తున్నారన్నారు మీరు నా ప్రాణాలు ఏమైనా తీస్తారేమో ప్రయత్నించి చూడండి నేను ఇక్కడే కుర్చీ వేసుకొని కూర్చొని ఉంటాను ప్రయత్నించి చూడండి అని చాలెంజ్ చేశారు.

వైభవంగా పెంచలకోనలో శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రం,శ్రీ పెనుశి?ల లక్ష్మీ నరసింహ స్వా మి వారి దేవస్థానం నందు శ్రీరా మనవమి సంద ర్భంగా గురువారం ఆలయ అసిస్టేంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జ నార్ధ న్ రెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షణలో ఉదయం 8.30 గంట లకు స్నపన తిరు మంజనం, ఉదయం 10.30 గంటల కుశ్రీవార్లకు కళ్యాణోత్సవం సాయంత్రం 6గంటల కు బంగారు హనుమం త సేవ ఆస్థానం ఆలయ ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వా మి,పెంచల పెంచలయ్య స్వాముల, వేదపండితుల మంత్రో చ్చారణలతో అత్యంత వైభవంగా జరిగిందని, ఈ కార్యక్రమా నికి ఉభయకర్తలగా దుగ్గిరెడ్డి నార సింహారెడ్డి ధర్మపత్ని నిరు పమ నిర్వహించారు. వీ రికి ఆలయ వేదపండితులు వేదా ఆశీర్వచనం చేశారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధి కారి జనార్ధన రెడ్డి తెలిపారు.

కోడూరు మస్తాన్ రెడ్డికి ఎంపీ ఆదాల శ్రద్ధాంజలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి తండ్రి కోడూరు మస్తాన్ రెడ్డికి నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. కోడూరు పాడులో కోడూరు కమలాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోడూరు మస్తాన్ రెడ్డి ఇటీవల పరమపదించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తో పాటు డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, వైసీపీ నేతలు శ్రద్ధాంజలి ఘటించారు.

పేదలకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ పరిసర ప్రాంత మైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో సుమారు 100 మందికి గురువారం చికెన్ బిర్యానీ పంపిణీ చేసి పేదల ఆకలి తీర్చారు. కావలి పట్టణానికి చెందిన మనుబోలు సుబ్బారాయుడు జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి సుభాషిణి కుమార్తె తేజస్విని, కొడుకు లోకేష్ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాతలు వారి కుటుంబ సభ్యులు శ్రీనాథ్, శ్రీకాంత్, కిరణ్, మణి, వరమ్మ, పద్మ పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సుబ్బారాయుడు జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం గొప్ప విషయం అని తెలిపారు. సుబ్బారాయుడు మరణం ఆ కుటుంబానికి ఎంతో బాధను మిగిల్చిందని బాధను వ్యక్తం చేశారు. వారి కుటుంబానికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుబ్బారాయుడు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర - కావలి : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పట్టణంలోని అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ నందు వస్త్ర వ్యాపారులు సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వేద పండితులచే ఆయన ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వస్త్ర వ్యాపారులు పాల్గొన్నారు. పట్టణంలోని ఉత్తరం పేట రామాలయం, దక్షిణం పేట రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ముసునూరు లోని హనుమాన్ క్షేత్రంలో శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నిధి దేవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవులు నాయుడు దంపతులు, ఇంటూరి శ్రీహరి, ముసునూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలో నందావారి వీధిలో గల శ్రీరాముల వారి గుడి వద్ద శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులు పండుగగా నిర్వహించారు. గాయత్రి కాలేజీ రామకృష్ణ దంపతులు మరియు జిల్లెలమూడి అజయ్ కుమార్ దంపతులు , శ్రీరామనవమి కమిటీ సభ్యులు స్వామి వారి కళ్యాణం లోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. రామనామ స్మరణతో భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వినియోగం జరిగింది.

కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: స్థానిక కొత్తపాలెం 14వ వార్డులో కృష్ణ బలిజ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కృష్ణ బలిజ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గా హరిప్రసాద్ మాట్లాడుతూ సీతారాముల కళ్యాణ వేడుకలను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటారని ఆయన అన్నారు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడైన శ్రీరాముడు తన రాజ్యంలో ప్రజలను సుఖశాంతులతో ఉండేలా పాలించారని సీతారాముల కథ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రా యంగా నిలిచిందని ఆయన అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ప్రజలందరూ వేడుకలు నిర్వహించుకుంటున్నారంటే ఆయన చరిత భావితరాలకు ఇచ్చిన స్ఫూర్తిని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాయుడు హరిప్రసాద్ కృష్ణ బలిజ యోజన విభాగం జిల్లా ఇంచార్జ్ యర్రంశెట్టి ఆనంద మోహన్, కృష్ణ బలిజ సంఘం యువజన నాయకులు కోదండ రామయ్య, నాయుడు మహేష్, నాయుడు మాధవరావు, నీలిశెట్టి కృష్ణమోహన్, చెన్నం శెట్టి వాసు, పసుపులేటి పవన్ కళ్యాణ్, పసుపులేటి నాగేంద్ర, పాశం అయ్యప్ప, పాశం మహేష్, కృష్ణ బలిజ సంఘీయులు పాశం శ్రీనివాసులు, పాశం సుబ్రమణ్యం, నాయుడు సుబ్బారావు, నాయుడు మల్యాద్రి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని శ్రీ సాయిబాబా ఆలయం లో శ్రీరామనవమీ సందర్భంగా గురువారం సాయి బాబా ఆల యం కమిటీ సభ్యులు దాత ల దాతృత్వంతో అత్యంత వైభవం గా మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారని ఆలయ కమిటీ తెలిపారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం లో శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా భక్తులు వేకువ జామున నుంచే దేవాల యాలకు చేరి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చు కు న్నారు. మండలంలోని కొమ్మల పూడి, గురు విందు పూడి, మడమనూరు, అక్కంపేట ,మద్ది వోలు, కొలనుకుదురు తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిడూరు రోడ్ లోని సాయిబాబా గుడి రాముల వారి కళ్యాణం నిర్వహించి మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. మనుబోలులోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా పిడూరు గ్రామానికి చెందిన దేగపూడి పుల్లారెడ్డి, పావని దంపతులు వ్యవహరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

రేపు మనుబోలు వైఎస్ఆర్ క్రాంతిపథం వారిచే పెరటికోళ్ళు పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని పొదుపు సంఘాల మహిళలకు శనివారం ఉదయం మనుబోలు సంఘమిత్ర ద్వారా పెరటికోళ్ల పంపిణీ చేయనున్నట్టు ఏపియం వనజాక్షి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలో మొత్తం 5 పాయింట్స్ లో ఈ పంపిణీ చేస్తామని ఆమె అన్నారు. మడమనూరు బిసి కాలనీ వద్ద 14 యూనిట్లు, వీరంపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద 16 యూనిట్లు, కొమ్మలపూడి పంచాయతీ కార్యాలయం వద్ద 11 యూనిట్లు, మనుబోలు సంఘమిత్ర ఆఫీస్ వద్ద 40 యూనిట్లు, బద్దెవోలు జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద 20 యూనిట్లు కలిపి మండలం మొత్తం 101 యూనిట్లు పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు.

శ్రీ రామచంద్రుడి స్ఫూర్తితో అధర్మాన్ని అణచివేయాలి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని రామ్ నగర్, వేమాల శెట్టి బావి వద్ద శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. తొలుత అక్కడ నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని రాములు వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ శ్రీరామ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వేలాది మంది ప్రజలు విచ్చేశారనీ, వారి కోసం ఎంతో చక్కగా సౌకర్యాలను ఏర్పాటు చేసిన కార్యనిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీరాములు వారు కారణజన్ములని, ధర్మాన్ని అధర్మం దాటేస్తున్న, కమ్మేస్తున్న సమయంలో, అధర్మ పాలన జరుగుతున్న సమయంలో ధర్మస్థాపన కోసం వచ్చిన మహానుభావుడు భగవంతుడు శ్రీరాముడు అని తెలిపారు. శ్రీ రాముల కళ్యాణంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన స్ఫూర్తితో అధర్మాన్ని అణిచి వేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తోటి వారికి అధర్మం జరుగుతుంటే మనకెందుకులే అని ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల నరేంద్ర రెడ్డి, కనపర్తి గంగాధర్, రమేష్ చౌదరి, శ్రీనాథ్, మిర్చి రవి పాల్గొన్నారు.

అనిల్ బిసి నాయకుడని మద్దతిస్తే మాదిగల పైన దాడి చేసి కేసులు పెట్టిస్తావా?: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఒక బీసీ నాయకుడుగా వచ్చిన అనిల్ కుమార్ యాదవ్ గెలుపు కోసం 2019 ఎన్నికల్లో తమ పని చేస్తే అనిల్ కుమార్ యాదవ్ దళితులు మాదిగలపై దాడులు చేయించే పరిస్థితికి దిగజారారని సీమాంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు కొత్తూరుఅంబాపురం స్థలాల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. అంబాపురం భూములకు సంబంధించిన నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు ఇటువంటి సంబంధం లేకపోయినా పదేపదే జోక్యం చేసుకుంటున్నారన్నారు. నిన్న అధికార పార్టీకి చెందిన 20 మందిని అరెస్టు చేశారని వారిని విడిపించేందుకు నగర ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్న ప్రోత్సాహానిక *జిల్లాలోని మాదిగలందరూ రగిలి పోతున్నారని నెల్లూరు జిల్లాలో అనిల్ కుమార్ ఎక్కడ పోటీ చేసినా ఓడించి తీరుతామని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య తో పాటు పలువురు దళిత సంఘం నేతలు హెచ్చరించారు. కొత్తూరు అంబాపురంలోని సర్వే నెంబర్ 1/ 1 లో నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ బంధువు కార్పొరేటర్ ప్రసాద్ ఇప్పటికే మూడు ఎకరాలు అమ్మకాలు చేశాడని దీనిపై అనిల్ ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నేతలు, దళిత సంఘ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దళిత సంఘ నేతలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు తోపాటు పలు దళిత సంఘ నేతలను అరెస్టు చేశారు. దళిత సంఘ నేతలు వేసుకున్న సుమారు 300 గుడిసెల తొలగింపు ప్రక్రియ నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తో సహా అన్ని పట్టణ పోలీస్‌స్టేషన్ల సీఐలు మోహరించారు. దళిత సంఘ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

శ్రీరాముల వారి జీవితం ప్రస్తుత సమాజానికి ఆదర్శం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహోన్నత వ్యక్తిత్వం కల్గిన శ్రీరామచంద్రుల వారి జీవితం మానవాళికి ఆదర్శ ప్రాయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని నగరంలోని శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించిన జగదభిరాముడు శ్రీ సీతారామ స్వామి కళ్యాణానికి సతీ సమేతంగా హాజరై కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు దంపతులతో కలసి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిరాటంకంగా, దిగ్విజయంగా జరుపటం సంతోష దాయకమన్నారు. ధర్మాన్ని కాపాడటానికి ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ధీటుగా ఎదుర్కోవాలనే శ్రీరాముల వారి జీవితం ప్రస్తుత సమాజానికి ఆదర్శమన్నారు. జీవితంలో ఆచరించాల్సిన, సాధించాల్సిన వాటి గురించి స్వయంగా ఆచరించి చూపి పురుషోత్తముడిగా అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె వి యన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ తండ్రి గా, భర్తగా, అన్నగా కుటుంబంలోని అన్ని బంధాలకు ఆదర్శంగా నిలిచిన సకల గుణాభిరాముడు శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శమని, మనిషిలోని బలాలు, బలహీనతలు అన్నీ కలగలిపి జీవితంలోని ప్రతి పార్శాన్ని స్పృశించిన అద్భుత మహాకావ్యం రామాయణం అన్నారు. చిన్న నాటి నుండే రామాయణ ఇతిహాసాన్ని గురించి తెలియచెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

నేడు మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వైఎస్ఆర్ ఆసరా పంపిణీ: వైసిపి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర పంచాయతీలోని మద్దుల మడుగు సెంటర్ లోని మండలం మార్కెట్ కమిటీ ప్రాంగ గణంలో శుక్రవారం ఉదయం 9గంటల కు ఆసరా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి , స్థానిక సంస్థల ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ రానున్నారని, మండల వైసీపీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు కార్యక్రమంను విజయవంతం చేయాలని మండల జెసిఎస్ ఇంచార్జ్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

2024 లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలి: మాదాల

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: 2024 సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్య మంత్రి గా చేయడానికి మొట్ట మొదటి సీటు కందుకూరుదే కావాలని వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదా ల లక్ష్మీనరసింహం (చిన్న)అన్నారు. కందుకూరు ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టిడిపి 41వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో బుధవారం వలేటివారిపాలెం బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం టిడిపి జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడి 2024 సంవత్సరంలో టిడిపిని గెలిపించాలని కోరారు. రానున్నది రామరాజ్యమన్నారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. 2024లో పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు గెలుపునకు కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ల వారికి అత్యంత ముఖ్యమైన గౌరవమైన పార్టీ టిడిపి అన్నారు ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిగా పనిచేచి 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రి గా చేయాలన్నారు. అనంతరం కేక్ కట్ చేచి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం(చిన్న), వలేటివారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని అంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పరిటాల భాస్కరరావు, వలేటి నరసింహం, కామినేని అశోక్, ప్రగడ మోహన్, భరత్, చొప్పర రాఘవులు, చొప్పర చినబ్రహ్మయ్య, కామినేని వీరయ్య, ఇరుపని సత్యనారాయణ, ముతకని బ్రహ్మయ్య, వసంత రావు పాల్గొన్నారు.

మాదిగలతో పెట్టుకుంటే రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వచ్చే ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యేలాగా దళితులు మాదిగలు ముందుండి పోరాటం చేస్తారని, మాదిగల సత్తా ఏమి టో రానున్న రోజుల్లో చూపిస్తామని, మాది గల పక్షాన బాధ్యతా యుతంగా ఆర్డీవో వ్యవహరించాల్సింది పోయి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బయ్య మాదిగ విమర్శించారు.

ఘనంగా నగర సంకీర్తన

విశాలాంధ్ర-కలువాయి:శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని గురువారం కలువాయ గ్రామంలో కలువాయ హిందూ ధర్మ పరిరక్షణ సమితి వారి అధ్వర్యం లో రామనామ సంకీర్తన లతో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ సర్వభయ నివారిణి రామ నామమే అనీ, ధర్మోత్తముడైన శ్రీరామచంద్ర ప్రభువు ప్రపంచానికే ఆదర్శప్రాయుడని తెలిపారు. రామనామ స్మరణలో సత్సంకల్పాలు ఉద్భ విస్తాయన్నారు. బజారు వీధిలోని శ్రీరామాలయం నుండి ప్రారంభమైన సంకీర్తనా కార్యక్రమం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్,వాల్మీకీ రామాలయం, అంకమ్మ, పోలేరమ్మ, శ్రీ చెన్నకేశవస్వామి,కలువాయమ్మ దేవస్థానాలను దర్శించుకుంటూ సాగింది.. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు,లలితా పారాయణ గ్రూపు సభ్యులు,వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు,అధిక సంఖ్యలో రామభక్తులు పాల్గొన్నారు.

ఉక్కుపరిశ్రమల ఏర్పాటులో చిన్న పరిశ్రమలకు అవకాశం ఉందా?

పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉక్కు పరిశ్రమల ఏర్పాటులో చిన్న పరిశ్రమలకు అవకాశం ఉందా? అని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్లో అడిగారు. చిన్న పరిశ్రమలను ఉక్కు పరిశ్రమల రంగంలో ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలను తీసుకుంది అని కూడా ప్రశ్నించారు. కేంద్ర ఉక్కు గనుల శాఖ ఉప మంత్రి పగ్గన్ సింగ్ కులస్తే దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారితో పాటు ఉక్కు తయారీదారుల అన్ని విభాగాలతో ప్రభుత్వం విస్తృతమైన సంప్రదింపులు జరిపిందని తెలిపారు. ఆయా విభాగాల ప్రాజెక్టు వ్యయం తోపాటు కొన్ని ప్రమాణాలు కూడా నిర్దేశించినట్లు పేర్కొన్నారు.

ఏపీ చేనేత అభివృద్ధికి కేంద్రం ఏ విధంగా ప్రోత్సహిస్తోంది?

లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ ఆదాల



విశాలాంధ్ర బ్యూ రో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్లో చేనేత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ విధం గా ప్రోత్సహిస్తోమ్దని నెల్లూరు ఎంపీ ఆదా ల ప్రభాకర్ రె డ్డి లోక్సభలో ప్ర శ్నిం చారు. కేంద్ర జౌళి శాఖ ఉప మంత్రి దర్శన జర్దోష్ దీనికి రాత పూర్వకంగా సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ జౌళి పరిశ్రమకు ప్రఖ్యాతిగాంచిందని తెలిపారు. ఏపీలో 10,475 మరమగ్గాల యూనిట్లు ఉన్నాయని, వీటితో 35,176 రకాల ఉత్పత్తులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విశాఖ పట్నంలో వెయ్యి కుట్టు యంత్రాలతో టెక్స్ టైల్ పార్క్ నడుస్తోందని తెలిపారు. వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పందూరి, చీరాల, పెడన, మాధవరం, మదనపల్లె తదితర ప్రాంతాల్లో 1.78 లక్షల మంది కార్మికులు దీనిపై ఆధారపడి ఉన్నారని పేర్కొన్నారు. ఇక్కడ ఎగుమతులు, ఉత్పత్తుల కోసం ఓడీఓపి పథకాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశ్రమల ప్రోత్సాహకానికి ముడి సరుకు సరఫరా, మౌలిక సదుపాయాల కల్పన, దేశీ,విదేశీ మార్కెట్లలో మార్కెటింగ్ తదితర కార్యక్రమాలను చేపడు తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా నవమి వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: శ్రీరామనవమి సందర్భంగా మండలం లోని పలు ఆలయాల్లో ప్రత్యేకపూజలు గురువారం నిర్వహించారు. పొట్టెంపాడు పొట్టెంపాడు రామాలయంలో స్వామివారికి కళ్యాణం జరిపి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముత్తుకూరు జెన్కో పునరావస్ కేంద్రం నక్కల మిట్ట కాలనీలో ఉన్న రామాలయంలో స్వామివారికి కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణ, స్థానిక వైసిపి నాయకులు గండవరపు సురేష్ బాబు పాల్గొన్నారు. కృష్ణపట్నంలోని కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు ఏకొల్లు కోదండ రామయ్య, రాగాల శివకృష్ణ, రాగాల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగామనుబోలు గ్రామం లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు శాస్త్రోక్తంగా పూజ లు నిర్వహించి వేదమంత్రా లు నడుమ స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేశారు. భక్తుల సహాయ సహకారాలతో ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు.

పేదోడి పార్టీ టిడిపి..

విశాలాంధ్ర-ముత్తుకూరు: పేదవాడి సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటైన పార్టీ టిడిపి అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర తెలిపారు. టిడిపి ఏర్పాటై 41 వ సంవత్సరంలోకి వచ్చిన సందర్భంగా ముత్తుకూరు లో ఆ పార్టీ పతాకాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలన్నీ అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టిడిపిని ఏర్పాటు చేశారన్నారు. మునసభులు, కరణాలు వ్యవస్థను అధికారంలోకి రాగానే తొలగించి, మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రామారావుకి దక్కిందన్నారు. తెలుగు వాడి ని ఢిల్లీలో నే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన వ్యక్తి రామారావు అని ఆయన తెలిపారు. తదుపరి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. గతంలో ఎన్నడూ కూడా సర్వేపల్లి నియోజకవర్గంలో 2000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసిన ఘనత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికే దక్కింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ముత్తుకూరు నెల్లూరు రోడ్డు మాత్రమే వేసిందని మరి ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి ప్రజా వ్యతిరేక తను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన పట్టబదులందరికీ తమ ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. పతాకావిష్కరణ అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మండల నాయకులు ఏ కొల్లు కోదండ రామయ్య, మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, ముత్తుకూరు నాయకులు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ నన్నం దీనయ్య,నాయకులు కొత్తపల్లి రమేష్, విష్ణువర్ధన్ రావు, పల్లాల రవీంద్ర, అక్కయ్య గారి ఏడుకొండలు ,రాగాల శివకృష్ణ,మండల ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు గ ర్రాటి ఉదయ్ కుమార్, పెడ కాల మోహన్ రావు, ట్రేడ్ యూనియన్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్లి మత్స్య కార్యతర ప్యాకేజీ రాని వారందరికీ వెంటనే ఇవ్వాలని డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

సన్నిధి శ్రీరామనవమి ప్రతిభాపురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సన్నిధి ప్రచురణల ఆధ్వర్యంలో 67 వ నెలనెలా వెన్నెల కార్యక్రమం స్థానిక మాగుంటలే అవుట్ లోని సన్నిధి కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీరామ నవమి సాయంత్రం జరిగింది. సమావేశంకు అధ్యక్షత వహిం చి న ప్రముఖ సాహిత్య వేత్త అల్లు భాస్కరరెడ్డి నెలనెలా వెన్నెల కార్యక్రమంలో ఎందరో ప్రముఖులు పాల్గొన్నా రని, వాటిని పుస్తకాలుగా దృశ్య మాధ్యమాలలో ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ కవి కీలక ఉపన్యాసం చేసే ముఖ్య అతిథిగా విచ్చేసిన కవి పరిచయం చేశారు. ముఖ్య అతిథిగ హాజరైన సుప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య, ప్రజాకవి అద్దేపల్లి రామ్మోహన్ రావు సాహిత్య ప్రస్థానం అంశంపై ప్రసంగిస్తూ బందరులో జన్మించిన ప్రజాకవిని పరిచయం చేశారు. డా.టేకుమళ్ళ అద్దేపల్లి 14 కవిత్వ సంపుటాలు, 13 విమర్శనా గ్రంథాలను రచించారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఒరిస్సా, కర్ణాటక, తమిళనాడు వంటి ప్రాంతాల్లో రెండు వేలకు పైగా సాహిత్య ఉపన్యాసాలు ఇచ్చారని చెప్పారు. అద్దేపల్లికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వందలాదిమంది శిష్యులు, వేలాదిమంది అభిమానులున్నారని వారి గ్రంథాలైన అంతర్జ్వాల, మెరుపు పువ్వు, సంఘం శరణం గచ్ఛామి, అల్లూరి కథా కావ్యాల లోని ఆయన కవిత్వ వైఖరిని విశ్లేషించారు. ఎనభై ఏళ్ళ ఆయన ప్రస్తానంలో వ్యక్తిగత స్వార్థ ఊసే లేని ఆయన పూర్తి కవిత్వమయ విధానాన్ని, ఆయన జీవన రేఖలను సభకు వివరించారు..ఈ సందర్భంగా వి ఆర్ కాలేజీ విశ్రాంత ఉపన్యాసకులు కోడూరు ప్రభాకరరెడ్డి రచయిత పాయసం సుబ్రమణ్యం అల్లు భాస్కర రెడ్డి, డాక్టర్ పెరుగు రామకృష్ణ , డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య లకు శ్రీరామ నవమి ప్రతిభాపురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు. పలువురు సాహితీప్రియులు, సన్నిధి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక కార్యాచరణ

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆదురుపల్లిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కొనసాగింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆదురుపల్లి మెయిన్ రోడ్డు, ఎస్సీ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాల బుక్ లెట్ లను వారికి అందచేసి వారిచే చదివించి అన్ని అందాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి పలువురు అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ కాలనీలో వాసులు తమకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారని, త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలైన వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే సమస్యలను ఆయా శాఖల అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని అన్నారు. విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని కాలనీలో ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన గృహాలకు అవసరమైన విద్యుత్ స్థంభాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే వారికి హామి ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను వైఎస్సార్ ఆసరా నగదు జమ అయ్యిందా లేదా అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మూడో విడత వైఎస్సార్ ఆసరా నగదు ను జమ చేశారని, ఆయనకు అందరూ అండగా నిలవాలంటూ పేర్కొన్నారు.గ్రామానికి చెందిన కరిముల్లా అనే వ్యక్తి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ తనకు సదరం సర్టిఫికేట్ మంజూరు చేయించి పెన్షన్ అందించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే జిల్లా వైద్యారోగ్యశాఖాధికారితో ఫోన్ లో మాట్లాడారు. కరిముల్లాకు సత్వరమే వైద్యసహాయంతో పాటు అతనికి అవసరమైన సర్టిఫికేట్ మంజూరు చేయించేలా చూడాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలుపుతున్న ప్రతి సమస్యను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో రివ్యూ సమావేశాలు నిర్వహించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 11న ఆత్మకూరులో రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ తమ సమస్యలను తహశీల్దార్ల దృష్టికి ప్రజా ప్రతినిధుల ద్వారా తీసుకురావాలని కోరారు. ఆదురుపల్లి పర్యటన సందర్భంగా పలు ప్రాంతాలలో ప్రజలు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సాదర ఆహ్వానం పలికారు. తమ ఇంటికే తమ నాయకుడు రావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారు హర్షం వ్యక్తం చేశారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- జాతీయ వడ్డెర సంఘం, మహిళ విభాగం అధ్యక్షురాలు మల్లినిర్మల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ విభాగం సెక్రటరీ విజయ్ కుమారిని జెడ్పీ ఆఫీసులో కలసి, వడ్డెర సమస్య లపై వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. వడ్డెర కులం ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా అత్యంత వెనుకబడి ఉంది. ఒకటేమిటి అన్ని రంగాలలో వెనుకబడి ఉంది. దీనికి మూల కారణం 1871లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం.వడ్డెరలు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడు తున్నారని , స్వాతంత్ర్యానికి సహకరిస్తున్నారని వడ్డెర లపై సిటి యాక్టు ప్రయోగించిందన్నారు. బ్రిటీష్ వారితో వడ్డెరలు పోరాటం చేశారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం బడ్డే ఓబన్న చరిత్ర అన్నారు. అప్పటి నుండి వడ్డెర లు నేరస్తులుగా సమాజంలో ముద్ర వేయబడ్డారని, భరతమాత దాస్య శృంఖలాలను తెంపడానికి ప్రయత్నించిన వడ్డెర లకు సంకెళ్లు వేయబడ్డా యన్నారు. నేరస్తులుగా, వడ్డెర లు ఒకచోట నుండి ఇంకొక చోటికి సంచార జీవితం గడుపుతూ, సమాజంకు దూరంగా, గుడిసెలు వేసుకొని, అస్పృశ్యత ను అనుభవిస్తూ జీవించారన్నారు. బ్రిటీష్ వారి చిత్ర హింసలకు వడ్డెర కులం ఛిద్రమైందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో వడ్డెర కులస్తులపైన కేసులు నమోదు చేయబడ్డాయి. ఏ చిన్న గొడవ, దొంగతనం జరిగినా , వడ్డెర కులం వారిని పిలిపించి విచారించేవారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చిన, ఆ సిటి యాక్టు నుండి వడ్డెర కులానికి విముక్తి లభించలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అనేక కమిషన్లు కమిటీలు డీఎన్టీలోని కులాల ను అధ్యయనం చేయడానికి వేయబడ్డాయి. అందులో కొన్ని ప్రధానమైన కమిటీలు కమిషన్లను తెలియపరుస్తున్నాను. క్రిమినల్ ట్రైబ్స్ ఎంక్వైరీ కమిటీఅయ్యంగార్ కమిటీ, కాలేకరి కమిషన్లోకూర్ కమిటీ అనంతరామన్ కమిషన్, వెంకటాచలయ్య కమిషన్, బాలకృష్ణ రానా కే కమిషన్జస్టిస్ ఈశ్వరయ్య కమిషన్‌కు రాంజీ ఇదేశ్ కమిషన్జస్టిస్ రోహిణి కమిషన్ దాదాపుగా అన్ని కమిషన్లు, కమిటీలలో ప్రత్యేకించి వడ్డెర కులం గురించి నొక్కి వక్కాణించాయన్నారు. వడ్డెరల వెనుకబాటు తనాన్ని ప్రస్తావించారు.1972లో వడ్డెర లతో పాటు డిఎన్టి లో ఉన్న ఎరుకల, యానాది, లంబాడి కులాలను ఎస్టిలో చేర్చి వడ్డెరల్ని మాత్రం బీసీ ఏ లో చేర్చారు. అప్పటినుండి వడ్డెర లు దారుణంగా నష్టపోయారన్నారు. ఎస్ టి రిజర్వేషన్ కోల్పోయారని, అప్పటినుండి వడ్డెర లు ఎస్టీ రిజర్వేషన్ కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు కూడా వడ్డెర ల వెనుక బాటుతనాన్ని ,వడ్డెర లకు రిజర్వేషన్ కల్పించాల్సిన ఆవశ్యకతను రెండు మూడు సందర్భాలలో తెలిపిందన్నారు. దశాబ్దాలు గడిచిపోయాయి .ఒక దశాబ్దం నుండి అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలోనూ, దేశంలోని ప్రధాన జాతీయ పార్టీలు వారి మేనిఫెస్టోలలో వడ్డెర కులం కు ఎస్టీ రిజర్వేషన్ హామీని ఇచ్చాయి. రాష్ట్రంలో గత టిడిపి ప్రభుత్వం వడ్డెర కులానికి ఎస్టీ రిజర్వేషన్ కోసం సత్యపాల్ కమిటీని వేసింది. ఆ కమిటీ ఇంతవరకు ఎటువంటి రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వలేదన్నారు. వడ్డెర కులంలో ని దాదాపుగా 80 శాతం సమస్యలు ఎస్టీ రిజర్వేషన్ తోనే అంతమవుతాయన్నారు. విద్య, ఆర్థిక, సామాజిక ,ఒకటేమిటి అన్ని రంగాలలో పురోగమించడం ఎస్టీ రిజర్వేషన్ తో సాధ్యమవుతుందన్నారు. దయవుంచి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నామన్నారు. ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ "శాసన మండలి" కి ఇద్దరు వడ్డెర లకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు, మీ చారిత్రాత్మక నిర్ణయానికి వడ్డెరల తరఫున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానన్నారు.